ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 13.05.2025 సమయం: 13.20 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ మోదీ ఈ ఉదయం పంజాబ్ లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు.

2. ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపధ్యాన్ని ప్రజలకు తెలియజేసే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ఈరోజు నుంచి 11 రోజుల పాటు దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహిస్తోంది.

3. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా ఈ సాయంత్రం హైదరాబాద్ లోని చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమహల్లా ప్యాలెస్‌లో స్వాగత విందు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

4. రాష్ట్రంలో కొన్ని చోట్ల ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**PM-ADAMPUR**

ప్రధానమంత్రి నరేంద్ మోదీ ఈ ఉదయం పంజాబ్ లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న సాహసులైన వాయు సేన సైనికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి వారి ధైర్యసాహసాలను కొనియాడారు. సామాజిక మాధ్యంలో చేసిన పోస్టులో ఆపరేషన్ సింధూర్లో అసమాన ధైర్య సాహసాలు , అంకితభావం కనబరిచిన వారిని

కలుసుకోవడం  ప్రత్యేకమైన అనుభూతి అని తెలియజేశారు. వారు అందించిన సేవలకు దేశం ఎన్నటికీ కృతజ్ఞతతో ఉంటుందని అన్నారు.

NSD

తిరంగా యాత్ర

ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో బిజెపి ఈరోజు నుంచి 11 రోజుల పాటు దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహిస్తుంది.        ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ధృడ సంకల్ప నాయకత్వం, సాయుధ దళాల పరాక్రమం గురించి ప్రజలకు తెలియజెప్పేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. ఈనెల 23వ తేది వరకు కొనసాగే ఈ ప్రచార యాత్రలో  – ప్రముఖ వ్యక్తులు, మాజీ సైనికులు, సామాజిక కార్యకర్తలు పాల్గొంటారు. ఈ ప్రచారం... రాజకీయంతో ప్రమేయం లేకుండా అన్ని వర్గాల నుంచి మద్దతు లభించిన ఒక అంశంపై ప్రజలను ప్రోత్సహించేలా ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

NSD

J&K-GUNFIGHT

మరోవైపు  జమ్మూ కాశ్మీర్ లోని సోఫియాన్ జిల్లాలో  ,  శుక్రు కెల్లేర్ అటవీ ప్రాంతంలో ఈ ఉదయం భద్రతా దళాలకు  ,  ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు , సైన్యం, సిఆర్పిఎఫ్ సంయుక్త బృందం గాలింపు చర్యలు చేపట్టి, అనుమానిత ప్రదేశానికి చేరుకోగానే అక్కడ దాగిన ఉగ్రవాదులు మన బలగాలపై కాల్పులు జరిపారని పోలీస్ వర్గాలు ధృవీకరించాయి.

NSD

సరస్వతీ పుష్కరాలు

జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతీ పుష్కరాలకు ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. పుష్కరాల ఏర్పాట్లను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యవేక్షిస్తున్నారు. పుష్కరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. దక్షిణ భారత దేశంలో కాళేశ్వరంలో మాత్రమే సరస్వతీ పుష్కరాలు జరుగుతుండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలు ఆకాశవాణి ప్రతినిధి యం సాని సంతోష్ అందిస్తున్నారు.

డెస్క్

**నియామకపత్రాలు**

నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్లు , జూనియర్ టెక్నికల్ అధికారులుగా ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు నియామకపత్రాలు అందజేస్తారు. హైదరాబాద్ జలసౌధలో రేపు సాయంత్రం ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో నియామక పత్రాలు అందించనున్నారు.

డెస్క్

CBSE XII – RESULTS

CBSE 12వ తరగతి పరీక్షా ఫలితాలు ఈరోజు ప్రకటించారు. ఈసారి ఫలితాల్లో బాలికలు మరోసారి బాలుర కంటే 5.94 శాతం మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. ట్రాన్స్ జెండర్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. మొత్తం 16 లక్షల 92 వేల 794 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 88.39 శాతం మంది విద్యార్థులు ఈ బోర్డు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. గత సంవత్సరం కంటే ఇది 0.41 శాతం అధికం.

NSD

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

ఎల్ ఆర్ ఎస్ రాయితీ

25 శాతం రాయితీతో లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఉద్దేశించిన ఎల్ ఆర్ఎస్ పథకం గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గడువును పెంచాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

డెస్క్

మిస్ వరల్డ్ పోటీలు

మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా ఈ రోజు హైదరాబాద్ లోని చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ , చౌమహల్లా ప్యాలెస్‌లో స్వాగత విందు కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సాయంత్రం 4 గంటల నుంచి ఐదున్నర గంటల వరకు చార్మినార్ నుంచి లాడ్ బజార్ వరకు హెరిటేజ్ వాక్ చేయనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు చౌమహల్లా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారు. చార్మినార్ వద్ద మిస్ వరల్డ్ పోటీ దారులకు మార్ఫా బ్యాండ్ తో స్వాగతం పలుకుతారు. లాడ్ బజార్లో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో గాజులు , ముత్యాలు, తదితర వస్తువులు కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. అనుభవజ్ఞులైన గైడ్‌ల సహకారంతో నగరానికి సంబంధించిన చారిత్రక విశేషాలను వివరిస్తారు. హెరిటేజ్ వాక్ నేపథ్యంలో చార్మినార్ , చౌమహల్లా ప్యాలెస్ పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

ఇదిలా ఉండగా, నిన్న రాత్రి నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ వద్ద గల బుద్ధవనాన్ని మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. నాగార్జున సాగర్ తీరాన ఉన్న విజయ విహార్ లో జరిగిన ఫోటో షూట్ లో పాల్గొన్నారు.

అలాగే మిస్ వరల్డ్-2025 పోటీదారుల్లో 35 మంది రేపు హనమకొండ , వరంగల్ జిల్లాలలో పర్యటించనున్నారు.

డెస్క్, పీటీసీ, నల్గొండ, వరంగల్

ఉపాధ్యాయులకు శిక్షణ

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలు పెంపొందించేందుకు ఈ రోజు నుంచి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. రెండు విడతలుగా ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుంది. మొదటి దశలో భాగంగా గణితం , ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రాల్లో బోధనా మెలకువలపై శిక్షణ ఇస్తున్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈరోజు నుంచి 17 వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఉన్నత పాఠశాలలో గణిత , ఆంగ్లం, సాంఘిక శాస్త్రాల్లో బోధన మెలకువలపై ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మూడు దశల్లో ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తామని తెలిపారు.

సంగారెడ్డి, ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

క్రీడా శిబిరాలు

వనపర్తి జిల్లాలో విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉచిత వేసవి క్రీడల శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశామని జిల్లా క్రీడల ,యువజన శాఖ అధికారి సుధీర్ రెడ్డి అన్నారు. జిల్లాలో క్రీడలు , యువజన శాఖ ఆధ్వర్యంలో వివిద క్రీడాంశాల్లో ఆసక్తిగల విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన వివరాలను మా ఆకాశవాణి ప్రతినిధికి వివరిస్తూ..

సౌండ్ బైట్ :వనపర్తి జిల్లా క్రీడల,యువజన శాఖ అధికారి సుధీర్ రెడ్డి

వనపర్తి

వాతావరణం

రాష్ట్రంలో కొన్ని చోట్ల ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే పలు ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్ , కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల , కరీంగనర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదారాబాద్, వికారాబాద్, మెదక్ తదితర జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. అలాగే వచ్చే మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ఇదిలా ఉండగా నిన్న రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో వరద నీరు నిలిచింది. అమ్మకానికి సిద్ధం చేసిన ధాన్యం కుప్పలు తడిచిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పీఎన్, రాజన్న సిరిసిల్ల

ఐపిఎల్

ఐపిఎల్ 2025 లో మిగిలిన 17 మ్యాచ్ లకు సంబంధించి షెడ్యూల్ విడుదల అయింది. మే 17 నుంచి మ్యాచ్ లు తిరిగి ప్రారంభమవుతాయి. ఫైనల్ తో సహా లీగ్ స్టేజ్ లో 13, ప్లే ఆఫ్స్ 3 మ్యాచ్ లు జరగనున్నాయి. బెంగళూరు, జైపూర్, ఢిల్లీ, ముంబై, లఖ్ నవూ, అహ్మదాబాద్ లో మ్యాచ్ లు జరుగుతాయి. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన బిసిసిఐ షెడ్యూల్ ను ఖరారు చేసింది.

ఎండ్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం . తిరిగి రాత్రి 8 గంటల 20 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.